# విద్య, క్రీడల వల్లే మంచి గుర్తింపు

**- యువతకు తెలిపిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి**





గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో మంగళవారం 2025--26 విద్యా సంవత్సరానికి జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎస్ఎస్ సి పబ్లిక్ పరీక్షలలో ప్రభుత్వ పాఠశాలలలో జిల్లాస్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన 34 మంది విద్యార్థిని, విద్యార్థులకు వారి ప్రధానోపాధ్యాయులు, తల్లి, తండ్రులు సమక్షంలో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ప్రతిభా పురస్కారాలు అందజేసి, పేరుపేరున పలకరించి అభినందించారు. విద్యార్థులతో మమేకం అయ్యి భవిషత్తు కార్యాచరణను జిల్లా కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వారి తల్లి,తండ్రులు వారి మనోభావాలను జిల్లా కలెక్టరుతో పంచుకుని, ఎంతో ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో రాష్ట్రానికి, మన జిల్లాకు మంచి గుర్తింపు తెచ్చేది విద్య, క్రీడలు మాత్రమేనని యువత ఆలోచనలు చేసి, ముందుకు అడుగులు వెయ్యాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తూ అనేక వినూత్న మార్పులతో విద్యావ్యవస్థను మరింత అభివృద్ధి చేస్తోందన్నారు. ప్రతి విద్యార్థి నిర్దిష్టలక్ష్యాన్ని ఎంచుకుని, ప్రణాళికతో ముందుకు సాగితే తప్పక విజయం సాధించవచ్చునని తెలిపారు. జిల్లాలో ప్రతి విద్యార్థి అంకిత భావంతో, ప్రణాళికా బద్ధంగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు విజయానికి ఉపాధ్యాయులు కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, సాంకేతికతతో కూడిన వినూత్న బోధన పద్ధతులను ప్రవేశ పెడుతున్నామని తెలిపారు. విద్యార్థులు శారీరక, మానసిక వికాసానికి క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. చిన్నవయస్సు నుంచే భావ వ్యక్తీకరణ, మంచిని వినడం, ఆలోచన శక్తివంటి లక్షణాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ప్రైవేటు పాఠశాలలుపై ఉన్న అపోహలను విడనాడి ప్రభుత్వ పాఠశాలలు ప్రాముఖ్యతను గుర్తించాలని తల్లిదండ్రులకు సూచించారు. నిరుపేదలకు విద్య అత్యంత శక్తివంతమైన ఆయుధమని, తల్లిదండ్రులు కష్టాన్ని గుర్తించి విద్యార్థులు కష్టపడి చదవాలని అన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను కూడా ముందుకు తీసుకురావడంలో ప్రభుత్వ పాఠశాలలు విశేషకృషి చేస్తున్నాయని తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థులు తల్లులు ఖాతాల్లో ఒక్కో విద్యార్థికి రూ 15 వేలు చొప్పున జమ చేస్తున్నామని అన్నారు. ఎన్నో అవకాశాలు కల్పిస్తున్నామని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని ఉన్నత చదువులు చదివి విద్యార్థులు బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి యం.వెంకటలక్ష్మమ్మ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి వై.విశ్వమోహన్ రెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతులు సంక్షేమ శాఖ డిడి ఆర్.వి.నాగరాణి, సర్వశిక్ష అభియాన్ ఏపిసి కె.పంకజ్ కుమార్, డిసివో యన్.భారతి, మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాలలు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# పెదపూడి చెరువులో ఉపాధి పనులు పరిశీలించిన అధికారులు

గాయత్రి వార్తలు



బాపట్ల జిల్లా వేమూరు నియోజ కవర్గం అమృతలూరు మండల పరిధిలోని పెదపూడి గ్రామంలో మంగళవారం ఉపాధి హామీ పనులను అధికారులు తనిఖీ చేశారు.గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న చెరువు అభివృద్ధి కి ఉపాధి హామీ పథకం నిధులు రూ.9.50 లక్షలు అంచనాతో మంజూరు అయ్యాయి,ఈ క్రమంలో అధికారులు పనులు పరిశీలించి కూలీలకు తగు సూచనలు సలహాలిచ్చారు.ఈ పనులను మండల ప్రత్యేక అధికారి,హౌసింగ్ పీడీ,వై. వెంకటేశ్వరరావు,ఎంపీడీవో,భవనం మారుతి శేషమాంబ, పంచాయతీ కార్యదర్శి,భోగాది తిరుమలరావు పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో, మాట్లాడుతూ చెరువులో పనులను కూలీలు నాణ్యతగా చేయాలని,ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించి,మంచి పేరు తీసుకురావాలని కోరారు.కార్యక్రమంలో,కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేది కూటమి ప్రభుత్వం మాత్రమే

**- ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ (చంటి)**





గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

ప్రజలంతా ముక్తకంఠంతో, ఏకపక్షం వహించి గెలిపించుకున్న కూటమి ప్రభుత్వం ప్రస్తుతం ప్రజల ఆకాంక్షలను గెలిపించేందుకు అనునిత్యం శ్రమిస్తోందని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి వ్యాఖ్యానించారు. జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు కళ్ళకు కట్టినట్లు చూపేందుకు అభివృద్ధి పనుల్లో వారిని బాగస్వాములను చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో ఏలూరు నగర ప్రజలందరికీ 138కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి గోదావరి జలాలను సమృద్ధిగా అందించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నామని, త్వరలోనే ఈ బృహత్ ప్రణాళిక పనులు ప్రారంభం కానున్నాయని ఆయన ప్రకటించారు. ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ 15వ ఆర్థిక సంఘం నిధులు 37లక్షల రూపాయలతో స్థానిక 27వ డివిజన్ కండ్రికగూడెం సెంటర్ బాలాజీ నగర్‌లో నిర్మించిన సిసి రోడ్డు, డ్రైనేజి, 28వ డివిజన్ బిడి కాలనీలో నిర్మించిన సిసి రోడ్డును ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులతో ముచ్చటించిన ఆయన కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులపై వారి మనోగతాలను తెలుసుకున్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యతాక్రమంలో ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని పూర్తిచేస్తున్నట్లు వారికి వివరించారు. ఇంకేమైనా సమస్యలున్నాయా అంటూ వారిని ప్రశ్నించి వారి వద్ద నుంచి సమాచారం తీసుకున్నారు. ఒక్కొక్కటిగా అన్ని పనులు పూర్తి చేయడం జరుగుతుందని, ప్రజలు తమ కళ్ళ ఎదుట జరుగుతున్న అభివృద్ధిని కూడా మిగిలిన వారితో పంచుకుని కూటమి ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతివ్వాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా పలువురు ఎమ్మెల్యే బడేటి చంటిని అభినందిస్తూ సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ఏలూరు నియోజకవర్గంలో ప్రాధాన్యతాక్రమంలో అభివృద్ధి పనులను కొనసాగిస్తున్నామన్నారు. తొలి ప్రాధాన్యత రోడ్ల నిర్మాణానికి కేటాయించి ఆ దిశగా అనేక ప్రాంతాల్లోని రహదారులను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేశామన్న ఆయన,,, అదేబాటలో కేంద్ర ప్రభుత్వ గ్రాంట్లతో సిసి డ్రైన్ల నిర్మాణానికి కూడా చర్యలు చేపట్టామన్నారు. భవిష్యత్తు అవసరాలు తీర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్న ఆయన,,, రానున్న రోజుల్లో నీటి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు 138 కోట్ల రూపాయల నిధులతో గోదావరి జలాలను సమృద్ధిగా అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. నాలుగు ప్రాంతాల్లో అందుకు అవసరమైన ట్యాంకుల నిర్మాణాలను ఏడాదిన్నర కాలంలో పూర్తిచేసేలా పటిష్ట ప్రణాళికలు అమలు చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. జరుగుతున్న అభివృద్ధి పనుల్లో ప్రజలను కూడా పూర్తిస్థాయిలో భాగస్వాములను చేస్తూ వారితోనే పూర్తైన పనులకు ప్రారంభోత్సవాలు చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు. వాస్తవాలను అర్ధం చేసుకుని, తమ కళ్ళెదుట జరుగుతున్న అభివృద్ధిని అంచనా వేసుకుంటూ ప్రజలు కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, డిప్యూటి మేయర్ కర్రి శ్రీనివాసరావు, కో- ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్సెమ్మార్ పెదబాబు, కార్పొరేటర్ తంగిరాల అరుణ, క్లస్టర్ కో ఇన్చార్జ్ ఆర్నేపల్లి తిరుపతి 27వ డివిజన్ ఇన్ఛార్జి యడ్లపల్లి శివ, కో ఇంచార్జ్ బోడెం వెంకట్రావు, 28, డివిజన్ కో ఇన్చార్జ్ మహమ్మద్ ఖాజా, శనివారం పేట సహకార బ్యాంకు చైర్మన్ కోనేరు వంశీకృష్ణ, ఏలూరు అగ్రికల్చర్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ అమరావతి అశోక్, పార్టీ నాయకులు బెజ్జం అచ్చయమ్మ తంగిరాల సురేష్, లంకపల్లి మాణిక్యాలరావు, కందుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అధికారిక ధృవీకరణకు ప్రతీకగా పట్టాదారు పాసుబుక్స్



గాయత్రి వార్తలు

ప్రభుత్వ అధికారిక ధృవీకరణకు ప్రతీకగా పట్టాదారు పాస పుస్తకాలు నిలుస్తున్నాయని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు.మైలవరం మండలం గణపవరంలో "మీ భూమి - మీ హక్కు" రీ సర్వే పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు మంగళవారం పాల్గొన్నారు.కూటమి నేతలతో కలిసి పాసు పుస్తకాలు రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ రీ సర్వే ద్వారా భూములపై స్పష్టమైన హక్కులు రైతులకు కల్పించడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రభుత్వ రాజముద్రతో ఇచ్చే పాస్ పుస్తకాలు రైతులకు భద్రత, నమ్మకం కలిగిస్తాయని తెలిపారు.గత వైసీపీ పాలనలో రైతుల ఆత్మాభిమానాన్ని దెబ్బతీస్తూ అహంకారంతో కూడిన విధానంతో తమ వ్యక్తిగత ఫోటోలను ప్రచురించి రైతులకు పాస్ పుస్తకాలు ఇచ్చారన్నారు.కానీ కూటమి ప్రభుత్వంలో రైతుల ఆత్మ అభిమానానికి ప్రాధాన్యతిస్తూ స్పష్టమైన వివరాలతో కూడిన రాజముద్రతో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇవ్వడం ప్రభుత్వ ప్రజాస్వామ్య పాలనకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- త్రాగునీటి సమస్య వెంటనే పరిష్కరించాలి**

**- రాష్ట్ర మంత్రివర్యులు కొలుసు పార్థసారథి**



గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

రాష్ట్ర మంత్రివర్యుల కొలుసు పార్థసారథి మంగళవారం నూజివీడు నియోజకవర్గం లోని సుంకొళ్ళు గ్రామంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు .మంత్రివర్యులు గ్రామంలో ప్రతీ ఒక్కరినీ అప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకున్నారు.గౌడ బజారులో పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకుని రాగా తక్షణమే స్పందించి అధికారులకు ఆదేశించారు.ముఖ్యంగా గౌడ బజారులో గత వారం రోజుల నుండి త్రాగునీరు రావడం లేదని, పంచాయతీ సెక్రటరీ కి ఎన్ని సార్లు పిర్యాదు చేసిన స్పదించడం లేదని స్థానికులు పిర్యాదు చేయగా మంత్రి సెక్రటరీని మందలించారు.రేపు సాయంత్రానికి త్రాగునీరు అందించాలని సెక్రటరీ ని ఆదేశించారు.డ్రైనేజి సక్రమంగా లేదని, గౌడబజారు రామాలయం అభివృద్ధిచే యూలని,వీరభద్రస్వామి గుడి అభివృద్ధి చేయాలని, కోరగా అధికారులకు వెంటనే ఫోన్ చేసి త్వరలో గ్రాట్లు మంజూరు చేయాలని అధికారులకు ఆదేశించారు. రెవిన్యూ సమస్యలు, పింఛన్లు, రోడ్లు, గృహ నిర్మాణ బిల్లులు వంటి సమస్యలు దృష్టికిరాగా,ప్రజలకు క్షేత్రస్థాయిలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అందాలని అధికారులను అదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు,కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# కెజిబివి విద్యార్థులకు ప్రతిభ అవార్డులు




గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

కుకునూరు మండలంలోని వేలేరు, కుక్కునూరులలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కలెక్టర్ వెట్రి సెల్వి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ చేతుల మీదుగా మంగళవారం ప్రతిభ అవార్డులు అందజేశారు ఈ విద్యా సంవత్సరం 2026లో పదవ తరగతి ఫలితాల్లో మంచి ప్రగతిని కనబరిచిన విద్యార్థులు కేజీబీ కుక్కునూరు పాఠశాల విద్యార్థిని జెర్సీ, వేలేరు పాఠశాల విద్యార్థిని సంతోషిత లకు ప్రతిభ అవార్డు మెమెంటో అందజేశారు . ఏజెన్సీలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ మంచి ప్రతిభతో,ఉత్తమఫలితాలను సాధించిన విద్యార్థులను కలెక్టర్,డిఈఓ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు పంకజ్ కుమార్, జి సి డి ఓ నవీన, కుకునూరు మండల విద్యాశాఖ అధికారి ధనలక్ష్మి, కస్తూరిబా గాంధీ పాఠశాల ప్రత్యేక అధికారులు సుశీల, రాఘవమ్మ, విద్యార్థులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భారతీయ జర్నలిస్టులకు "పులిట్జర్" పురస్కారం

**- అవార్డు అందుకున్న విజువల్ జర్నలిస్ట్ ఆనంద్ ఆర్కే , ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్,ఎడిటర్ సుపర్ణా శర్మ**




గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

పులిట్జర్ అవార్డు సాధారణంగా అమెరికాలో జర్నలిజం, సాహిత్యం, సంగీతం వంటి రంగాల్లో అత్యున్నత గుర్తింపు పొందినవారికి లభిస్తుంది.గతంలో ఫోటో జర్నలిజంలో విశేష ప్రతిభను కనబరిచిన కొంతమంది భారతీయులను ఈ అవార్డు వరించింది.అదేకోవలో ముంబైకి చెందిన విజువల్ జర్నలిస్ట్ (చిత్రాలతో కథనం) ఆనంద్ ఆర్కే, భారతీయ ప్రఖ్యాత జర్నలిస్ట్,ఎడిటరైన సుపర్ణా శర్మ 2026లో "పులిట్జర్"అవార్డు గెలుచుకున్నారు.ఇద్దరూ కలిసి డిజిటల్ నిఘా,సైబర్ మోసాలపై కథనం,ఒక భారతీయ వైద్యురాలు "డిజిటల్ అరెస్ట్"అనే మోసానికి గురైన సంఘటనపై వివరణ, టెక్స్ట్,చిత్రాలు ద్వారా ప్రజలకు అవగాహన కల్పించినందుకుగాను ఈ అవార్డు లభించింది.

